# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం
21.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్




చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


# ఉపాధి హామీపై బుల్డోజర్..

రైతుల ప్రయోజనాలపై మోదీ దాడి

నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాటం

సోనియాగాంధీ ఫైర్



5

ఉపాధి హామీ పథకమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం  పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్జోజర్ నడిపారని ఆరోపిం చారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ స్థానే కేంద్రం తీసుకు వచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జి రామ్ జి)బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావే శాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు.

# కేసీఆర్.. పోరుబాట

## ఫాంహౌజ్ వీడి...పబ్లిక్‌లోకి



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చాలా కాలం తర్వాత ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చారు.నేడు తెలంగాణ భవన్‌లో జరిగే బీఆర్ఎస్ సంయుక్త సమావేశానికి హాజరయ్యేందుకుగాను శనివారం రాత్రి ఫాంహౌసను వీడి.. నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.  నేడు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ కార్యకర్తల సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొననున్నారు.

- నేడు బీఆర్ఎస్ సంయుక్త సమావేశానికి గులాబీ బాస్..
- శనివారం రాత్రే నందినగర్ నివాసానికి..
- ప్రాజెక్టులపై పోరుబాటకు ఉద్యమకార్యాచరణ ప్రకటించే ఛాన్స్

4

### ఇక రేవంత్‌ని ఫుట్‌బాల్ ఆడతా



# మత విద్వేషాలను అణచివేస్తాం

అన్ని మతాలకు సమాన గౌరవం కల్పిస్తాం

సంక్షేమంలో తెలంగాణను నంబర్‌వన్ చేస్తాం

క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణలో మత విద్వేషాలకు తావులేదని, ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మత ప్రాతిపదికన దాడులు చేయాలని చూసిన వారిని, అలాంటి ఘటనలను ప్రభుత్వం అణచివేసిందని తెలిపారు. ఇతర మతాలను కించపరిస్తే శిక్షించే విధంగా కర్ణాటక తరహాలో శాసనసభలో చట్టం తెస్తామని ప్రకటించారు. ఎవరైనా ఇతర మతాలను కించపరిచేలా ప్రసంగించినా, దాడులకు పాల్పడినా కఠినంగా శిక్షించడానికి ఉన్న చట్టాలను కూడా సవరిస్తామని, అన్ని మతాలకు సమాన గౌరవాన్ని కల్పిస్తామని అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని, ద్వేషించే వారిని కూడా ప్రేమించాలన్న ఏసు క్రీస్తు బోధనలే ప్రజా ప్రభుత్వానికి దిక్సూచి అని పేర్కొన్నారు. శనివారం ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై కీలక ప్రసంగం చేశారు. మైనారిటీలకు అందించే సంక్షేమం ఎవరి దయ కాదని, అది వారి హక్కు అని స్పష్టం చేశారు. క్రైస్తవ, ముస్లిం సోదరులు ఎదుర్కొంటున్న స్మశానవాటికల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబరు నెల కేవలం క్రైస్తవులకే కాకుండా.. తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఒక మిరాకిల్ మంత్ అని సీఎం అభివర్ణించారు.

# చొరబాటుదారుల ఏరివేతకే ఎస్ఐఆర్

కాంగ్రెస్‌పై మోదీ ఫైర్



**గువాహటి:** ఎన్నికల ప్రక్రియలో చొరబాటుదారులను దూరంగా ఉంచేందుకే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎన్నికల కమిషన్ చేపట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అయితే చొరబాటుదారులను కాపాడేందుకు కొందరు ద్రోహులు ప్రయత్నిస్తున్నారని తప్పుపట్టారు. చొరబాట్లను నిలిపివేసేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అసోంలోని గువాహటిలో శనివారంనాడు జరిగిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, అసోం, ఈశాన్య రాష్ట్రాలకు దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ చేసిన తప్పిదాలను తాను సరిదిద్దుతున్నానని చెప్పారు.

# పొట్టి ప్రపంచ కప్ భారత జట్టు ఇదే

### గిల్ ఔట్ ఈశాన్ ఎంట్రీ

- టీ20 ప్రపంచ కప్ జట్టును ప్రకటించిన బీసీసీఐ

వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్

వైస్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్

అభిషేక్ శర్మతో జతగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్న సంజూ శాంసన్




ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్



టీ20 ప్రపం చకప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగనున్నది. ఈ సారి టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భారత జట్టు భావిస్తున్నది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ శనివారం టీ20 ప్రపంచ టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది.

3

# ఆరోగ్యమే మహా భాగ్యం

### వరంగల్ సివిల్ జడ్జి రాజ్ నిధి

**హనుమకొండ, వాస్తవం, డిసెంబర్ 20:**
వరంగల్ జిల్లా కేంద్రం పాపయ్యపేట చామన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మట్వాడ వరంగల్‌లో నిర్వహించిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు చెందిన జూనియర్ సివిల్ జడ్జి రాజ్ నిధి ముఖ్య అతిది గా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోషకాహార ఆహారోత్సవం (న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్)ను జడ్జి సందర్శించి తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం సరైన పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇంట్లో అందుబాటులో ఉన్న తక్కువ ఖర్చుతో తయారు చేయగల పోషకాహార పదార్థాలను పిల్లలకు అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి .సులోచన ,ఉపాధ్యాయులు భారత అశోక్ ,మీస నవీన్, కోట ఉమేష్ ,గరికపాటి తులసి రాణి, ఆడేపు హరిప్ర సాద్, కాసర్ల వంశీకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల్లో పోషకాహారంపై అవగాహన పెరిగిందని పాఠశాల ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు.

# సనుగుల సహకార సంఘంలో సభ్యత్వం, ఓటు హక్కు కల్పించండి

### ఫెర్టిలైజర్ యాప్ అవకాశం కల్పించండి





**వాస్తవం: చందుర్తి**
చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘం లిమిటెడ్ పరిధిలోని దేవుని తండా, జలపతి తండా పరిధిలోని రైతులకు సభ్యత్వంతో పాటు ఓటు హక్కు కల్పించాలని బాధితులు కోరుతున్నారు.సనుగుల సింగిల్ విండో పరిధిలోని దేవుని తండా, జలపతి తండా రైతులు తమకున్న పట్టేదారు పాస్ బుక్, ఆధార్ కార్డు కలిసి ఉండగా పలుమార్లు వినతులు చేసినా పాలకవర్గం, అధికారులు పట్టించుకోలేరు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చే రుణం, సంక్షేమ పథకాలతోపాటు యూరియా, ఫెర్టిలైజర్, రసాయన మందులు అందుకోలేకపోతున్నామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సింగిల్ విండో పాలకవర్గం రెండు పర్యాయాలు పొడిగింపు చేసినప్పటికీ తాజాగా ప్రభుత్వం సహకార చట్టం ప్రకారం పదవి పాలకవర్గాన్ని రద్దు చేశారు. సనుగుల సింగిల్ విండో పరిధిలోని ఉన్న దేవుని తండా, జలపతి తండా రైతులకు సభ్యత్వంతో పాటు ఓటు హక్కు కల్పించాలని, ఫెర్టిలైజర్ యాప్‌తో ఎరువుల మందులు పొందేలా అధికారులు తక్షణ స్పందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# చిరు వ్యాపారులకు అండగా నిలుస్తా



### కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా వ్యాళ్లహరీష్ రెడ్డి

### కాలుష్య కోరల నుండి నగరాన్ని కాపాడుకుందాం: వ్యాల్ల హరీష్ రెడ్డి

**వాస్తవం:గోదావరిఖని టౌన్:**
కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సమావేశం గోదావరిఖని స్వాగత్ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ల హరీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే అధ్యక్షులుగా ఎస్ కె మొయినుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్ డి ఇస్మాయిల్ బాబా,ముఖ్య సలహాదారులుగా ఎండి జాహిద్ పాష,ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె కిషన్ సింగ్,కోశాధికారిగా ఎండి ముజాహిద్, సలహాదారులుగా బూరుగు వంశీకృష్ణ,సంయుక్త కార్యదర్శి తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా నయీమ్, అంకుష్, తాళ్లపల్లి సమ్మయ్య, సందీప్, ఎస్ డి ఇమామ్, ఎండి సాహిత్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు,కార్యవర్గాన్ని అతిథులు సత్కరించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ, కార్మిక రంగ క్షేత్రంలో గత రెండు మూడు దశాబ్దాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న మీ వ్యాపారాలకు ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యాలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. మీకు ఎలాంటి ఆపద వచ్చినా నేను గాని వీహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా గాని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం రామగుండం పారిశ్రామిక ప్రాంతం ప్రస్తుత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుందని, కాలుష్య కోరల నుండి బయటపడేందుకు,సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నేను చేసే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని,ప్రస్తుత పాలకుల దౌర్జన్యాలకు కూల్చివేతలకు నిర్వీర్యమైన వ్యాపారాలను తిరిగి నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు తనతో కలిసి రావాలని కోరారు. ఒకప్పుడు ఈ ప్రాంతం ఎంతో పేరుగాంచిందని ఇప్పుడు మాఫియాకు అడ్డగా మారిందని ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నూతన కలుషితం లేని ఉపాధి అవకాశాలు గల ఐటీ, గ్రీన్ ప్రాజెక్టులు వస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ప్రస్తుతం ప్రజలు యువత అనారోగ్య భారిన పడి చిన్న వయసులోనే మృత్యువాత పడుతున్నారని దీని నుండి బయటపడేందుకు ప్రజా పాలన పేరుతో ఈ ప్రాంతాన్ని దోచుకుంటున్న పాలకులను తరిమికొట్టేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సామాన్లు అమ్మే ఎండి బషీర్ తల్లి జాన్ బి బేగం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వ్యాల్ల హరీష్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా,మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రవి నాయక్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, కో ఆప్షన్ మెంబర్ తస్లిమా భాను,మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి,మేకల రామస్వామి,మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్,బోట్ల పోషం తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

### - గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్



**వాస్తవం : జగదేవపూర్**
వృద్ధులకు సేవ చేయడం ఎంతో సంతృప్తి నిస్తుందని అలిరాజపేట గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అలిరాజపేట గ్రామంలో ఎస్ సీ వి రోస్, బాలవికాస ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ దుప్పట్లు, నిత్యవసర సరుకులు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని వృద్ధులకు సేవ కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో అగ్నాస్ సిస్టర్, ప్రిన్సిపాల్ జానా, ఏరియా కో ఆర్డినేటర్ శ్వేత, సిబ్బంది దీప, అబేదాబేగం తదితరులు పాల్గొన్నారు.



# పొట్టి ప్రపంచ కప్ భారత జట్టు ఇదే

- టీ20 ప్రపంచ కప్ జట్టును ప్రకటించిన బీసీసీఐ

**వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్**

**వైస్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్**

**గిల్ ఔట్ ఈశాన్ ఎంట్రీ**

**అభిషేక్ శర్మతో జతగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్న సంజూ శాంసన్**






**ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్**

## భారత జట్టు..

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకూ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ఇషాన్ కిషన్, వరుణ్ చక్రవర్తి.

వచ్చే ఏడాది భారత్–శ్రీలంక వేదికగా జరుగనున్న టీ20 ప్రపంచకప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగనున్నది. ఈ సారి టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భారత జట్టు భావిస్తున్నది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ శనివారం టీ20 ప్రపంచ టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రధాన కార్యాలయంలో జరిగిన సెలక్షన్ కమిటీ సమావేశంలో జట్టును ఎంపిక చేసింది. ఇదే జట్టు జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో కూడా ఆడనుంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ 2024లో దక్షిణాఫ్రికాను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. భారత్ తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే సంకల్పంతో ఈ టోర్నమెంట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. ఈ ఇది టోర్నమెంట్ 10వ ఎడిషన్. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటి వరకు ఏ జట్టు కూడా టైటిల్‌ను నిలబెట్టుకోలేకపోయాయి. సొంత గడ్డపై ఈ రికార్డును బద్దలు కొట్టాలని టీమిండియా కృతనిశ్చయంతో ఉన్నది. టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో శుభ్‌మన్ గిల్ దూరమయ్యాడు. మొన్నటి వరకు వైస్ కెప్టెన్‌గా కొనసాగిన గిల్ స్థానంలో అక్షర్ పటేల్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ఫామ్ లేమితో గిల్ ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా.. వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్, రింకు సింగ్ జట్టులోకి తిరిగి వచ్చారు. ఇషాన్ చివరిగా 2023 నవంబర్ 28న ఆస్ట్రేలియాపై భారత్ తరఫున చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత ఇషాన్ దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపికయ్యాడు. కానీ అక్కడ ఒక్క మ్యాచ్ కూడా ఆడే ఛాన్స్ రాలేదు. పర్యటన మధ్యలోనే ఇషాన్ తిరిగి స్వదేశానికి వచ్చాడు. దేశవాళీ క్రికెట్ కంటే ఐపీఎల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాడన్న విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే జాతీయ జట్టులో చోటు కోల్పోయాడు. తాజాగా రెండేళ్ల తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. రింకు సింగ్ చివరిసారిగా ఆసియా కప్‌లో ఆడాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో మాత్రం చోటు దక్కలేదు. శుభ్‌మన్ గిల్ స్థానంలో అక్షర్ పటేల్‌ను టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. అక్షర్ గతంలో కూడా టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వాస్తవానికి ఈ సారి ఎవరూ ఊహించని విధంగా ఇషాన్ కిషన్ జట్టులోకి తిరిగి వచ్చాడు. కిషన్ ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఫైనల్‌లో 101 పరుగులు చేశాడు. టోర్నమెంట్ మొత్తం అద్భుతమైన బ్యాటింగ్‌తో అలరించాడు. ఇషాన్ చేరికతో జితేష్ శర్మ చోటు కోల్పోయాడు. సంజు శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తాడు. జట్టును ప్రకటించే సమయంలో అజిత్ అగార్కర్ మాట్లాడుతూ సంజు శాంసన్ వికెట్ కీపర్‌గా కొనసాగుతాడని తెలిపాడు. గిల్ జట్టులో లేకపోవడంతో అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. శాంసన్, అభిషేక్ ఓపెనింగ్ జోడీ అద్భుతంగా ఉంటుంది. గతంలో ఇద్దరు ఓపెనర్లుగా వచ్చి పరుగుల వరద పారించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదవ టీ20లోనూ ఇదే దృష్యం కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ జరుగనున్నది. భారత్–శ్రీలంక సంయుక్తంగా టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇప్పటికే ఐసీసీ వేదికలను ఖరారు చేసిన విషయం తెలిసిందే. టీమిండియా టీ20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న ముంబయిలో యూఎస్‌ఏతో ఆడుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న నమీబియాతో ఢిల్లీలో ఆడుతుంది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడుతుంది.

అనంతరం ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లోని భారీ నరేంద్ర మోదీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడుతుంది.

**టీ20 ప్రపం చకప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగనున్నది. ఈ సారి టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భారత జట్టు భావిస్తున్నది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ శనివారం టీ20 ప్రపంచ టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది.**



## భగవద్గీత చదివి ఒత్తిడి, కష్టాలను అధిగమించా




దేశవాళీలో విధ్వంసక ఆటతో సెలెక్టర్లకు సవాల్ విసిరిన ఇషాన్ కిషన్ మళ్లీ నీలిరంగు జెర్సీ వేసుకోనున్నాడు. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్కండ్‌ను తొలిసారి ఛాంపియన్‌గా నిలిపిన ఇషాన్ అనుకున్నట్టే ప్రపంచకప్ బెర్తు దక్కించుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో స్వదేశంలో జరుగబోయే టీ20 ప్రపంచకప్ స్క్వాడ్‌కు తనను ఎంపిక చేయడంపై ఇషాన్ స్పందించాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ శనివారం ఏఎన్ఐతో మాట్లాడుతూ తనకు చాలా సంతోషంగా ఉందని అన్నాడు. భగవద్గీత చదవడం ద్వారా ఒత్తిడి, కష్టాలను అధిగమించానని చెప్పాడీ హిట్టర్. న్యూజిలాండ్‌తో ఐదు టీ20 సిరీస్‌తో పాటు ప్రపంచ కప్ కోసం ఎంపిక చేసిన 15మంది స్క్వాడ్‌లో ఇషాన్‌కు చోటు లభించింది. దేశవాళీలో మెరుపు ఇన్నింగ్స్‌లతో అవకాశం దక్కించుకున్నాడు. దాంతో.. రెండేళ్ల క్రితం చివరి టీ20 ఆడిన ఇషాన్ కిషన్‌ను మళ్లీ బ్లూ జెర్సీలో చూసే రోజులొచ్చేశాయి. టాపార్డర్‌లో రెండో వికెట్ కీపర్ ఉండాలనే ఉద్దేశంతోనే ఇషాన్‌కు చోటిచ్చామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. దాంతో.. ఈ చిచ్చరపిడుగుకు ప్రపంచకప్ స్క్వాడ్‌లోకి వచ్చాడు. ఈ సందర్భంగా ఎన్ఐఏ భారత స్టార్‌ను పలకరించింది. చాలా సంతోషంగా ఉంది. దేశవాళీలో నా టీమ్ జార్ఖండ్ తొలిసారి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ గెలుపొందడం పట్ల కూడా చాలా సంతోషంగా ఉంది. ప్రతిఒక్కరూ చాలా బాగా ఆడారు అని ఇషాన్ తెలిపాడు.

# కేసీఆర్ పోరుబాట

**నేడు బీఆర్ఎస్ సంయుక్త సమావేశానికి గులాబీ బాస్**

**శనివారం రాత్రే నందినగర్ నివాసానికి**

**ప్రాజెక్టులపై పోరు కోసం ఉద్యమ కార్యాచరణ**

**పెద్దసార్ ప్రకటించే ఛాన్స్**

**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చాలా కాలం తర్వాత ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చారు.నేడు తెలంగాణ భవన్‌లో జరిగే బీఆర్ఎస్ సంయుక్త సమావేశానికి హాజర య్యేందుకుగాను శనివారం రాత్రి ఫాంహౌసను వీడి.. నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. నేడు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ కార్యకర్తల సంయుక్త సమా వేశంలో ఆయన పాల్గొననున్నారు. మధ్యా హ్నం 2 గంటలకు కేసీఆర్ అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగే అవకాశముంది. వాస్తవానికి ఈ సమావేశాన్ని ఈ నెల 19నే నిర్వహించాలని నిర్ణయించారు. కానీ, పా ర్లమెంటు సమావేశాలు 19 వరకు కొనసా గడంతో... పార్టీ ఎంపీలు రాలేకపో తారన్న ఉద్దేశంతో 21వ తేదీకి వాయిదా వేశారు. చాలా కాలం తర్వాత పార్టీ విస్తృత సమావే శాన్ని నిర్వహిస్తుండడం, పైగా కేసీఆర్ పాల్గొం టుండడంతో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది.బీఆర్ఎస్ సంయుక్త సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులపై చర్చ జరిగే అవకాశ ముంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించి న పోలవరం-నల్లమల సాగర్‌తోపాటు బీఆ రఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపైనా చర్చించనున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 45 టీఎంసీల కృష్ణా జలాలతో సర్దుకు పోవాలనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తప్పుబడు తోంది. తాము 90 టీ ఎంసీల కోసం పోరాడామని, ఇప్పుడు 45 టీఎంసీలతోనే ఎలా సర్దుకుంటారని ప్రశ్ని స్తోంది. ఈ ప్రాజెక్టుల వ్యవహారంపై ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని పార్టీ నిర్ణ యించింది. ఈ సమావే శంలోనే దీనిపై లో తుగా చర్చించి, కార్యాచరణను ప్రకటించే అవకాశముంది. అయితే.. ఉద్యమ కార్యా చరణ తేదీలను మాత్రం ప్రకటించకపోవచ్చని తెలుస్తోంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్ని కలు ఇంకా జరగాల్సి ఉండడమే ఇందుకు కారణం. మునిసిపల్ ఎన్నికలతోపాటు జడ్పీ టీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మధ్యలో వీటికి షెడ్యూలు వెలువడితే.. ఉద్యమ కార్యాచరణ తేదీలకు ఇబ్బంది కలు గుతుందన్న ఉద్దేశంతో కార్యాచరణ తేదీలను ప్రకటించడం లేదని సమాచారం.





## ఇక జనంలోకి పెద్దసార్

**భారీ బహిరంగ సభలు**

**నేటి కేసీఆర్ సమావేశంలో నిర్ణయం**

**కేటీఆర్ కీలక ప్రకటన**

**రేవంత్‌ని ఫుట్‌బాల్ ఆడుకుంటా**

**ఆయనమాదిరి నేను చిల్లర రాజకీయాలు చేయ**

**వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను సక్సెస్**

**వచ్చేది బీఆర్ఎస్ సర్కారే**

**రేవంత్ ఒక కాలు కాంగ్రెస్‌లో మరో కాలు బీజేపీలో**

**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు.. నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని అన్నారు. రేవంత్ ఇంట్లో ఉన్న మహిళలు, పిల్లలు, మనువడి గురించి మాట్లాడనని తెలిపారు. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబసభ్యుల విషయంలో చిల్లర రాజకీయాలు చేయనని స్పష్టం చేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం సాయంత్రం మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని విషయాలపై కేసీఆర్ ఆదివారం దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ మొదలవుతుందని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసిందని.. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని వెల్లడించారు. కేసీఆర్ బహిరంగ సభలపై ఆదివారం సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మీడియా అడిగిన ప్రశ్నకు కూడా కేటీఆర్ సమాధానమిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే ప్రెస్ మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం పెద్ద కామెడీ అని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ 66 శాతం స్థానాల్లో గెలిచినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నది నిజమైతే.. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పది మందితో రాజీనామా చేయించి ఉప ఎన్నికకు రావాలని సవాలు విసిరారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను ఫెయిల్ కాలేదని కేటీఆర్ తెలిపారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాకనే 32 జిల్లా పరిషత్, 136 మున్సిపాలిటీలను గెలిచామని పేర్కొన్నారు. అదే రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించుకోలేకపోయాడని విమర్శించారు. తాను ఐరెన్ లెగ్ కాదని.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు ఐరన్ లెగ్‌లు అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే సూచిక అని అన్నారు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించదని అన్నారు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారని తెలిపారు. జీహెచ్ఎంసీల్లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదని ఆరోపించారు. గ్రేటర్‌ను మూడు కార్పొరేషన్లు చేయాలన్నది రేవంత్ రెడ్డి ఆలోచన అని తెలిపారు. గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై ముఖ్యమంత్రికి స్పష్టత లేదని అన్నారు.2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అఖిలేశ్ యాదవ్ మా పాత దోస్త్ అని కేటీఆర్ తెలిపారు. అఖిలేశ్‌ను కలిస్తే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు బాధ ఎందుకు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని అన్నారు. బీజేపీ ఎంపీ దుబే గృహప్రవేశానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు పోయాడో రామచంద్రరావు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లలో జరుగుతున్నాయో తెలుసని అన్నారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించింది బీజేపీ అని తెలిపారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇచ్చిందే రేవంత్ రెడ్డి అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఒక కాలు కాం గ్రెస్‌లో.. మరో కాలు బీజేపీలో ఉందనన్నారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉంటే.. కిషన్ రెడ్డి మాకు చేసిం దేంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఐనవోలు జాతరను విజయవంతంగా నిర్వహిద్దాం



**అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చూసుకోవాలి**

**మంత్రి కొండా సురేఖ**

**జనవరి 13 నుండి ప్రారంభమయ్యే ఐనవోలు జాతరపై సమీక్ష**

**వాస్తవం, హనుమకొండ, డిసెంబర్ 20:**

ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, జాతరను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జనవరి 13 వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఐనవోలు జాతర ఏర్పాట్లపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఐనవోలు జాతర నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలన్నారు. అదనంగా బస్సుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని జోగులాంబ, కొండగట్టు, కీసర, ఇతర చారిత్రక దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారు చేస్తుందన్నారు. ఐనవోలు జాతర ఏర్పాట్లను చాలెంజ్‌గా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ... ఐనవోలు జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వివిప దర్శనం కోసం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ...జాతరలో మెరుగైన సౌకర్యాలను వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వివిధ శాఖలు ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. సమీక్షా సమావేశం అనంతరం జాతర ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.సమావేశంలో డీసీపీ అంకిత్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కార్యనిర్వాహణాధికారి సుధాకర్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్..

## సోనియాగాంధీ ఫైర్

**న్యూఢిల్లీ:** ఉపాధి హామీ పథకమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారని ఆరోపించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ స్థానే కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జి రామ్ జి)బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు.'20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏతో మహాత్మా గాంధీ కలన సాకారానికి పటిష్టమైన అడుగు వేశాం' అని సోనియాగాంధీ చెప్పారు.దేశంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిల్లేని వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందని, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏతో ఉపాధి వలసలకు కళ్లెం పడిందని, ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందని, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయని చెప్పారు. అయితే ఎంజీఎన్‌ఆర్ ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందని, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందని తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదని, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదని, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించామని చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూముల్లేని పేదల ప్రయోజనాలపై దాడి జరిపారని అన్నారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం పోరాడానని, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్ధరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా గా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీని అవమానించి, పని హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతామని మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.



# కొండగట్టు భక్తుల సౌకర్యానికి

# టిటిడి కీలక నిర్ణయం

**రూ.35.19 కోట్లతో 96 గదుల సత్ర నిర్మాణానికి ఆమోదం**

**హైందవ ధర్మం ప్రాంతీయతలకు అతీతం**

**ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**వాస్తవం- చొప్పదండి :**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించే భక్తుల సౌకర్యార్థం టిటిడి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైంది అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.కొండగట్టులో దీక్ష విరమించి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, 96 గదుల సత్రాన్ని రూ.35.19 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు టిటిడి బోర్డు ఆమోదం తెలపడం అభినందనీయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఇటీవల కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సందర్భంగా అక్కడి భక్తులు, ఆలయ నిర్వాహకులు వ్యక్తం చేసిన అవసరాన్ని తాను గమనించినట్లు తెలిపారు. దీక్ష విరమణ చేసిన భక్తులకు తగిన వసతి సదుపాయాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న విషయాన్ని టిటిడి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.



దానికి అనుగుణంగా పాలకమండలి సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు,పాలకమండలి సభ్యులు, అధికారులు,ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ కుమార్ సింఘాల్,అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి,జాయింట్ ఈఓ వీరబ్రహ్మం సహా ఈ ప్రక్రియలో భాగమైన ప్రతి ఒక్కరికీ పవన్ కల్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సత్ర నిర్మాణంతో తెలంగాణలోని భక్తులు దీక్ష విరమణ అనంతరం తిరుమల శ్రీవారి దర్శనాన్ని మరింత సౌకర్యంగా చేసుకోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొడిమ్యాల్‌లో అగ్నిప్రమాదం

**యువకుల సాహసోపేత చర్యలతో తప్పిన పెను ప్రమాదం**



**వాస్తవం - చొప్పదండి :** జగిత్యాల జిల్లా, చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని కొడిమ్యాల్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానికంగా సముద్రాల సత్తయ్య నివాసంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం నెలకొంది.ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందగానే కళ్యాణ్, రిజ్వాన్, సుల్తాన్, బన్నీ, అజయ్ అనే యువకులు ధైర్యంగా ముందుకు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వారి వేగవంతమైన స్పందన వల్ల ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడగలిగారు.యువకుల సమయోచిత చర్యల కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పెను ప్రమాదం తప్పింది. వారి సాహసం, సేవాభావాన్ని స్థానిక ప్రజలు హర్షాతిరేకాలతో ప్రశంసించారు. ఇటువంటి మానవతా చర్యలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# గర్భవతులకు వైద్య సేవలు అందించడంలో ముందుండాలి

**మాతా శిశు సంరక్షణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్**

**బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ప్రత్యేక వైద్యుల బృందం**

**వాస్తవం, బెల్లంపల్లి, డిసెంబర్ 20:**
గర్భవతులకు ప్రభుత్వ వైద్య సేవలను అందించడంలో వైద్య సిబ్బంది ముందుండాలని తెలంగాణ రాష్ట్ర మాతా శిశు సంరక్షణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్ వైద్యులకు, సిబ్బందికి సూచించారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఏరియా దవాఖానాను ఆయన జాతీయ ఆరోగ్య మిషన్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ల బృందం సభ్యులు డాక్టర్ పద్మజ, డాక్టర్ శిల్పారెడ్డి డాక్టర్ విక్రమ్, డాక్టర్ మనోజ్ , డాక్టర్ నాగవేణి, డాక్టర్ శ్రీధర్‌లతో కలిసి సందర్శించారు. జిల్లాలో మాతా శిశుసంరక్షణ కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా బెల్లంపల్లి ఏరియా దవాఖానను తనిఖీ చేశారు. ప్రధానంగా గర్భవతులకు , శిశు సంరక్షణపై అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖానాలో నమోదైన గర్భవతుల వివరాలతో



పాటు సాధారణ ప్రసవాలు, సిజేరియన్‌లపై ఆడిట్ చేశారు. మహిళలు ఎక్కడి ప్రాంతం వారైనా ఆసుపత్రిలో కేసులను నమో దు చేసుకోవాలని, ఇలాంటి పొరపాట్లకు తావియ్యవద్దని, మాతృ, శిశు మరణాలను తగ్గించే కార్యక్రమంలో భాగంగా అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అంతకు ముందు ఈ ప్రత్యేక వైద్య బృందం మంచిర్యాల జిల్లాలోని కాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించింది. బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా దవాఖానాలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్.అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్యులు డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ భీష్మ, డాక్టర్ ప్రసాద్,డాక్టర్ అరుణ, డాక్టర్ సుధాకర్ నాయక్,డాక్టర్ రవి, డాక్టర్ దివ్య పాల్గొన్నారు.



# అధికారుల తీరుతో దెబ్బతింటున్న సింగరేణి కీర్తి ప్రతిష్టలు

**ఎఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**వాస్తవం: మందమర్రి డిసెంబర్ 20:**
సింగరేణిలో కొంతమంది అధికారుల తీరుతో సింగరేణి సంస్థ కీర్తి ప్రతిష్టలు దెబ్బతింటున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రిటైర్డ్ కార్మి కులకు లాభాల వాటా, పిఎల్ఆర్ బోనస్ ఇవ్వటానికి క్వాటర్ ఖాళీ చేయాలనే నిబంధన లేనప్పటికీ, అధికారుల అత్యుత్సాహంతో రిటైర్డ్ అయిన కార్మికులు క్వాటర్ ఖాళీ చేస్తేనే లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, అధికారుల చర్యను అయిన తీవ్రంగా వ్యతిరేకించారు. సింగరేణి సంస్థ నిధులు ప్రభుత్వానికి కోట్లల్లో ఇస్తున్నారని, విద్యుత్ సంస్థల నుండి సింగరేణి సంస్థకు రావాల్సిన 40 వేల కోట్లకు పైగా బకాయిలను రాబట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. సింగరేణికి సంబంధం లేని జిల్లాలో సంస్థ నిధులు కోట్లల్లో ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. సింగరేణిలో సంప్రదాయంగా వస్తున్న సింగరేణి అవత రణ దినోత్సవ వేడుకలను కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా జరుపు కునేవారని ఆయన గుర్తు చేశారు. వేడుకల నిర్వహణలో సింగరేణి సంస్థలో డబ్బులు లేవనే కారణంతో ఏరియాల జి ఎం కార్యాలయంలలో మాత్రమే సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించడం సిగ్గుచేటన్నారు. కొంతమంది అధికారులు కావాలని తక్కువ బడ్జెట్ కేటా యించి కార్మికుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తూ, సంస్థ భవిష్యత్తును నిర్వీర్యం చేయడానికి పూను కున్నారని, దీనికి భవిష్యత్తులో అధికారు లు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.



# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి





**జనాభా దామాషా ప్రకారం 8 వార్డులు కేటాయించాలి**
**మహా ఎంఆర్‌పీఎస్ డిమాండ్**

వాస్తవం : ఆర్ సి కుత్బుల్లాపూర్

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని మహా ఎంఆర్‌పీఎస్ డిమాండ్ చేసింది.జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని,వార్డుల డెలిమిటేషన్‌లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మహా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 24 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు.- 8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని మహా ఎంఆర్‌పీఎస్ డిమాండ్ చేసింది. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని 50 దళిత సంఘాలు తీర్మానం చేశాయని పేర్కొన్నారు. భూదాల విజయభాస్కర్ మాదిగ మాట్లాడుతూ రాబోయే జి ఎచ్ ఏం సి ఎలక్షన్‌లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు,కిషన్ రావ్ మాట్లాడుతు రిజర్వేషన్ సాధన కోసం జోనల్ కమిషనర్,హైదరాబాద్ కమిషనర్,అధికారులు వద్దకు కమిటీ అందరితో పాటు కలిసి మన కుత్బుల్లాపూర్‌లో రిజర్వేషన్ల సాధనకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియచేశారు.-జి ఎచ్ ఏం సి ఎలక్షన్ రిజర్వేషన్ సాధన సమితి జాక్ ఏర్పాటుఈ లక్ష్య సాధన కోసం కుత్బులాపూర్ నియోజకవర్గంలో రిజర్వేషన్ సాధన సమితి (జాక్) ఏర్పాటు చేసినట్లు ముత్యపాగ నర్సింగ్ రావ్ తెలిపారు.ఎస్సీ హక్కుల కోసం అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భూదాల భాస్కర రావు,ముత్యపాగ నర్సింగ్ రావ్, బుచ్చయ్య, సిద్దయ్య, పెరుమాండ్ల గోపాల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య (కాక)గోపాల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పృథ్వీ, మహా ఎమ్ ఆర్ పి 2మహిళా నాయకురాలు జజలరమ్యా, సుమారు 50 మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత



**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి**
**రవాణా,బీసీ సంక్షేమ శాఖా మంత్రి**
**పొన్నం ప్రభాకర్ గౌడ్**
**వీడియో కాన్ఫరెన్స్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా**
**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రోడ్డు భద్రత సామాజిక బాధ్యతని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.... గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు.గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పీఆర్, పోలీస్, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాంరాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. ఈ డియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పా షా,జి అన్వేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత, వి ద్య శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీస్‌లు, పాల్గొన్నారు.

**జాదరావుపేటలో**

# ఉచిత వైద్య శిబిరం



వాస్తవం : కాటారం

కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడూరు, జాదరావుపేట గ్రామంలో శనివారం స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శీతాకాలంలో వచ్చే వ్యాధులు, సీజనల్ సమస్యలపై అవగాహన కల్పించారు.చలికాలంలో వెచ్చని దుస్తులు,శాలువాలు,తలకు రుమాలు ధరించాలని,గోరువెచ్చని నీరు తాగాలని వైద్యులు సూచించారు. ఆహార పదార్థాలను వేడి చేసుకుని తీసుకోవాలని, చలిలో ఎక్కువసేపు తిరగడం వల్ల జలుబు,దగ్గు,జ్వరం వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,అవసరమైతే మాస్కులు ధరించాలని సూచించారు.జలుబు, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య కార్యకర్తలను,ఆశ కార్యకర్తలను లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పీ తిరుపతి రెడ్డి,మహిళా హెల్త్ అసిస్టెంట్ కె.శ్యామల, ఆరోగ్య కార్యకర్తలు స్వరూప,వెంకటలక్ష్మి పాల్గొనగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రేవంత్ సర్కార్ సగం సగం ఆగం ఆగం






**బహిరంగ సభలో హరీష్ రావు ఉద్ఘాటన**

వాస్తవం : ఆందోల్

కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ సగం సగం ఆగం ఆగం అన్న చందంగా మారిందని, వారు చెప్పిన పనుల న్నీ సగం సగం చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఉద్ఘాటించారు. శనివారం నాడు అందోల్ నియోజకవ ర్గం టీఆర్ఎస్ బలపరిచిన సర్పంచుల అభినందన సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సమావేశానికి అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షత వహించారు. హరీష్ రావు మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని అబద్ధపు ప్రచా రాలు ఉన్నాయని వారు చెప్పిన పనిలో ఏ ఒక్కటి సక్క గా చేయలేరు అన్నారు. రైతుబంధు సగం, రుణమాఫీ సగం, ఆడవారికి బస్సు ఫ్రీ మగవారికి డబుల్ చార్జ్, ఇలా వారు ఇచ్చిన వాగ్దానాన్ని సగం సగం చేస్తున్నారని ఈ కోపంతోనే గ్రామీణ ప్రజలు కాంగ్రెస్లో సగం మంది నే గెలిపించారని టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్కు 2% గెలుపు వచ్చిందని వారి ప్రభుత్వంలో మనకు 40% వచ్చిందని మరి ఇప్పుడు వారి గెలుపులో ఇప్పుడే ప్రజల నుండి వ్యతిరేకం వస్తుందని ఆయన పేర్కొన్నారు టీఆర్ఎస్ కూడా బాగానే పుంజుకుందని వచ్చే రెండేళ్ల లో టీఆర్ఎస్ ప్రభుత్వమే గెలుస్తుందని ఆయన జో షం చెప్పారు. కరోనా సమయంలో కూడా మన టీఆర్ఎస్ పథకాలు ఆగలేదని ఆయన గుర్తు చేశారు. చెక్ పవర్ లో ఇక్కడ సర్పంచ్ కు మీద రాష్ట్రపతికే ఉంటుందని కావున ఇట్టి అవకాశం సర్పంచ్ లు వినియోగించుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. సింగూర్ నుఆగం చే స్తున్నారని పరమతులుంటే వేసవిలో చేసుకోవాలి కానీ ఇప్పటినుంచే నీళ్లని వదిలేసి రైతులను దగా చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే బసవేశ్వర సంగమేశ్వరతో ఆందోల్ కు 150 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మే ము భావిస్తే ప్రస్తుత సర్కారు దాన్ని తుంగలో తొక్కిందని ఇది చేతకా నీ సర్కారు కాదా అని విమర్శించారు. రైతు లు ఓ పక్క యూరియా కోసం తన్నులాడుకుంటే రేవం త్ రెడ్డి మాత్రం ఫుట్బాల్ ఆటాడుకుంటున్నాడని ఆయన దుయ్యబట్టారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి ఆ మాట కూడా మాట్లాడడం లేదని ఆయన గుర్తు చేశారు. అదే కేసీఆర్ అయితే చెప్పకుండానే పెంచేవాడని ఆయన గు ర్తు చేశారు.రాజీవ్ యువ వికాసం పేరుతో హడావిడి చేసి దరఖాస్తు చేయించుకొని ప్రస్తుతం యువకులను దగా చేశారని విమర్శించారు.టీఆర్ఎస్ హయంలో రెప్ప పాటు కూడా పోనీ కరెంటు ప్రస్తుతం కరెంటు కోతతో రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అన్నారు. తెలం గాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ను చీకొట్టడం ప్రారంభ మైందని అందోలులో 72 మంది సర్పంచులు కాంగ్రెస్ స్థానాలు గెలవడం పైనే అర్థమవుతుందన్నారు.ఇక తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయ మని ఆయన తెలియపరిచారు. అనంతరం ఆందోల్ నియోజకవర్గం లో గెలిచిన సర్పంచ్లను వార్డ్ మెంబర్లను మండలాల వారీగా ఆయన చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిర ణ్ సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో అన్ని మండలాల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్ లు మాజీ ఎంపీపీలు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ప్రధాని ముసుగు తొలిగేది ఎప్పుడు?

**అధికారంలో ఉన్న ప్రారంభోత్సవానికి నిర్లక్ష్యం**

**రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ ఇంకెప్పుడు**

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ పెద్దపెల్లి జిల్లా నాయ కులకు భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణకు సమయము దొరకక విగ్రహం ముసుగు తొలగించి ఆవిష్కరించేది ఎప్పుడు అని కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద నూతన విగ్రహం నెల కొల్పి సంవత్సరం పైన అవుతున్న కూడా ఇంతవరకు విగ్రహ ఆవిష్కారణానికి నోచుకోకపోవడం వల్ల కాంగ్రెస్ నాయకులు పట్టించుకున్న దాకారాలు లేవని కార్యకర్తలు అభిమానులు లో లోపల మధున పడుతున్నారు తప్పు నాయకత్వానికి విగ్రహ ఆవిష్కరణ ముహూర్తం ఎప్పుడ ని అడగలేకపోతున్నారని పట్టణంలో గుసగుసలు విడిపి స్తున్నాయి. కనైనా అగ్రహనాయకత్వం రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణకు చొరువ చూపాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు కోరుతున్నారు.

# హైదరాబాదులో జరిగే క్రిస్మస్ వేడుకలకు బయలుదేరిన క్రైస్తవులు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

హైదరాబాద్ సెల్పీ స్టేడియంలో జరిగే క్రిస్మస్ వేడుకల కు మర్కుక్ మండలం నుండి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. శనివారం హైదరాబాదులో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే క్రిస్మస్ వేడుకలకు హా జరవుతున్నామని తెలంగాణ క్రిస్టియన్ క్రిస్టియన్ మైనా రిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ గజ్వేల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ అశోక్ కుమార్ అన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలకు అన్ని నియోజకవర్గాల నుండి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పా ల్గొంటారని రేవంత్ రెడ్డి సర్కార్ క్రైస్తవులకు పెద్దపీట వేసిందని అన్నారు. అలాగే ప్రతి చర్చికి పెయింటింగ్స్ నిమిత్తం 30 వేల రూపాయ లు ఇస్తున్నారని ఆయన అ న్నారు.ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి,బురుజుకిందికరు ణాకర్,చిన్నబాల గడ్డం కనకయ్య,లివింగ్ యూత్ ప్రెసి డెంట్ జోసెఫ్ ములుగు పాస్టర్ దేవిడ్ పాస్టర్ క్రిస్టఫర్, బురుజుకింది కనకయ్య,మహేష్,గుర్రాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు



**ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం**

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 29-12-2025 సోమవారం రోజున జరగబోయే ఉచిత నేత్ర వైద్య చి కిత్స శిబిరం వాల్పోస్టర్ ఆవిష్కరించిన చెన్నూరు పట్ట ణ సిఐ పొలిలినేని దేవేందర్ రావు పాల్గొనడం జరి గింది.వాల్ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం చెన్నూ రు పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని చెన్నూరు పట్టణ సీఐ పొలినేని దేవేందర్ రావు చెప్పడం జరిగింది.,ఈ కార్యక్రమం లో చెన్నూర్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ జాడి తిరుపతి , కార్యదర్శి లయన్ శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ జక్కుల సత్యనారాయ ణ,రావుల మధుకర్, బుద్దారపు తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన సర్పంచ్కు సన్మానం



వాస్తవం : అడ్డగూడూరు

మండల పరిధిలోని లక్ష్మిదేవికాల్వ గ్రామంలో నూత నంగా ఎన్నికైన సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి పూర్ణ చందర్ రావు ను శనివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో గ్రామయువకులు కలిసి శాలువాతోఘనం గా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృ ద్ధికి,ప్రజల సంక్షేమానికి ముందుండి నడిపిస్తారని ఆశి స్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పనుమటి అంజయ్య,దామెర్ల వీరయ్య,అక్కెనపల్లి నర్సయ్య,కంచు గట్ల వీరభద్రి,నీలగిరి అంతయ్య,బండి నర్సయ్య, పర్రె పాటి శంకర్ పాల్గొన్నారు.

**వెంకట్రావుపల్లి సర్పంచిని సన్మానించిన**

# మాజీ ఎమ్మెల్యే దాసరి



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి మండలంలోని వెంకటరావుపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్ మచ్చ అరుణ యాదగిరి మర్యాదపూర్వకంగా మాజీశాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు దాసరి మనో హర్ రెడ్డి వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ మచ్చ అరు ణ యాదగిరి తో పాటు వార్డ్ నెంబర్లు శాలువాతో స న్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము ప్రసాద్, రేచవేని మల్లయ్య, వేల్పుల సందీప్, పసునూటి రవి,మడిపెద్ది చంద్రయ్య, మంద స్వామి,అజయ్య,భూమయ్య,రవి,వెంగళ వెంక టేశం,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22 న మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)
క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం ఈ నెల 22 న మీ డబ్బు.మీ హక్కు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రోగ్రామ్ కన్వీనర్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఈనెల 22 నమధ్యాహ్నం 01.00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4వ తేదీన గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. 20 25 డిసెంబర్ 31వ తేదీ వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని తెలిపారు.క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని వివరించారు బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (%https://udgam.rbi.org.in%) ద్వారా పొందొచ్చని తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. బ్యాంకు శాఖ, బీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని ప్రోగ్రామ్ కన్వీనర్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు సూచించారు.

## భక్తుల సౌకర్యానికి ప్రత్యేక చర్యలు



వాస్తవం : వేములవాడ
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ భీమన్న దేవాలయంలో నూతన కళ్యాణకట్టలో భక్తుల సౌకర్యార్థం చర్యలు చేపట్టారు.నూతన కళ్యాణకట్టలో భక్తుల సౌకర్యార్థమై ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలు సమర్థవంతంగా ఉపయోగపడేలా మరమ్మతులు చేపట్టడంతో పాటు, పరిసర ప్రాంతాల్లోని డ్రైనేజ్‌ను పూర్తిస్థాయిలో శుభ్రం చేసే పనులు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమాలను ఆలయ సానిటేషన్ ఏఈఓ జిఅశోక్ కుమార్,ఏఈ రామ్ కిషన్ రావు పర్యవేక్షణలో సూపర్‌వైజర్ వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్

# ముత్యాల ముగ్గుల పోటీలు

వాస్తవం : శేర్లింగంపల్లి
మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ,కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది.దీనిలో భాగంగా ఈరోజు ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ 4వ బ్లాక్ , లింగంపల్లి బాపునగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ"పరిశుభ్రత,ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు"అని అన్నారు." ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రత



గా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో శ్రీమతి ఉమాచంద్రశేఖర్ ,విజయలక్ష్మి జడ్జీలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో 75 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు శ్రీమతి కస్తూరి,శ్రీమతి తస్వీర్ బేగం మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ,చంద్రశేఖర్,శ్రీమతి రమ్య పాల్గొన్నారు.

## గ్రూప్ 3 ఫలితాల్లో బీసీ స్టడీ సర్కిల్ ప్రభంజనం



వాస్తవం : సిరిసిల్ల
బీసీ స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తీసుకొని ఉద్యోగాలు సాధించిన ఐదుగురు అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి , వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని సౌజన్య విజేతలకు శనివారం స్టడీ సర్కిల్ లో చిరు సత్కారం చేశారు.పి శ్రావణ్ కుమార్, వి సాయి కృష్ణ, జి నాగరాజు, కెమల్లేష్, వై రఘువరన్ లు గ్రూప్ తో ఉద్యోగాలు సాధించారు. బీసీ స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల వారికి మేము చాలా రుణపడి ఉంటామని తెలుపుతూ బీసీ స్టడీ సర్కిల్ అభ్యర్థులుగా మేము గర్వపడుతున్నామని అన్నారు.ఉచిత శిక్షణ, లైబ్రరీ, వీక్లీ టెస్ట్ లు గ్రాండ్ టెస్ట్ లు, మాక్సిన్ లు, నాణ్యమయిన బోధకులచే విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి చెప్పారు. ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారిని బీసీ సంక్షేమ అధికారి సౌజన్య అభినదించారు.ఈ కార్యక్రమములో బీసీ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ హరీష్,సురేష్, కిరణ్మయి,నరేష్, మురళి,ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో సర్పంచులను ఆదర్శంగా నిలుపుతాం

ప్రజా ప్రతినిధుల సన్మాన సభలో జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి
వాస్తవం : శంకరపట్నం
అధికార పార్టీకి దీటుగా బిజెపి సర్పంచులను గ్రామ అభివృద్ధిలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఆదర్శంగా నిలుపుతామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శంకరపట్నం మండలంలోని వివిఎస్ఆర్ గార్డెన్ లో శనివారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఎనుగుల అనిల్ అధ్యక్షతన బిజెపి సర్పంచులుగా గెలిచిన ప్రజాప్రతినిధులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో చరిత్ర తిరగరాసిందని, గతంలో కంటె మెరుగైన స్థానాలను గెలుచుకున్నామని తెలిపారు. అధికార పార్టీకి



దీటుగా మండలంలో బిజెపి మంచి స్థానాలు గెలుచుకుందని భవిష్యత్తులో శంకరపట్నంలో బిజెపి పాగా వేయడం ఖాయమని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమన్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం లక్షల కోట్ల నిధులు మంజూరు చేశారని , ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్నాయని తెలిపారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు మోడీ ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే కొనసాగుతున్నాయి అన్నారు. అనంతరం గెలిచిన సర్పంచ్ కొయ్యడ కుమార్ యాదవ్, కొయ్యడ రజిత అశోక్, ఎన్నం మల్లేష్, మోరె స్వరూప రవి, దేవునూరి అంజలి సమ్మయ్య లను వివిధ గ్రామాల ఉప సర్పంచులు జంగ జైపాల్, పొన్నం మహేష్, చింతల శ్రీధర్ రెడ్డి,గుర్రం రేణుక శ్రీనివాసులు వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,మండల ఇంచార్జి గుజ్జ శ్రీనివాస్,నాయకులు దొంగల రాములు,దాసరపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్ గ్రామాల బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జీలు,వివిధ మోర్చాల నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ పై విస్తృత అవగాహన కల్పించాలి

## ప్రతి షాప్ వద్ద హెల్ప్ డెస్క్,ఒక సహాయకుడు ఉండాలి

## ఆయిల్ పామ్ లక్ష్యం చేరుకోవాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలతో సమీక్ష

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ పై విస్తృత అవగాహన కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ లక్ష్యం తదితర అంశాలపై జిల్లాలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలతో సమీక్ష సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ పై రైతులు డౌన్ లోడ్ చేసుకునేలా చూడాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఫెర్టిలైజర్ యాప్ వివరాలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని, అలాగే హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, పీఏసీఎస్ లలో ఎరువుల విక్రయాలు, నిలువ,ఎంత స్టాక్ ఉందో రోజూ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.బి ఆయిల్ పామ్ లక్ష్యం చేరుకోవాలివ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు,పీఏసీఎస్ సీఈఓలకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రైతులను కలిసి ఆయిల్ పామ్ సాగుతో లాభాలను వివరించాలని, సబ్సిడీలు, ప్రోత్సహకాలు,పంట ఉత్పత్తులకు మద్దతు ధర, అందుబాటులో ఫ్యాక్టరీ ఉందని విషయాలు తెలుపాలని, సాగుతో లాభాలు తెలియజేసి సాగు విస్తీర్ణం పెంచాలని సూచించారు. పలువురు వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలు ఆయిల్ పామ్ పెంపునకు కృషి చేస్తుండడంతో వారిని అభినందించారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులకు జిల్లాలో ఇప్పటికే పంట ఉత్పత్తులు వచ్చిన రైతుల క్షేత్రాలు చూపించాలని, అలాగే సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఆయిల్





పామ్ సాగుపై పీఏసీఎస్ లలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలు సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వేములవాడ, నాంపల్లి, గంభీరావుపేట, అల్మాస్పూర్, సనుగుల, ఇల్లంతకుంట పీఏసీఎస్ లు ఎఫ్ పీ ఓ లకు ఎంపిక కాగా, ఆయా పీఏసీఎస్ ల బాధ్యులను అభినందించారు. రైతులకు ఉత్తమ సేవలు అందిస్తూ.. వ్యాపారంలోనూ వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే జి రాం జి బిల్లును ఉపసంహరించుకోవాలి

## మహాత్మా గాంధీని అవమానపరచడమే బిజెపి లక్ష్యం

## జి రాం జి బిల్లు ప్రతులను దగ్ధం

వాస్తవం : సిరిసిల్ల

కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో జి రాంజి ఉపాధి హామీ బిల్లును ప్రవేశపెట్టింది. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేష్ గమాట్లాడుతూ....కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో జి రాం జి పేరుతో బిల్లును తీసుకురావడం జరిగిందని,ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు.పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నారని, ఇది మెరుగైన బిల్లు అని 100 రోజుల పనిని 12



5 రోజులకు పెంచుతున్నామని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు.కోట్లాది మంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలనే ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని, మహాత్మా గాంధీని అవమానపరిచే ఈ ఆలోచన తుది రూపం జి రాం జి బిల్లు ద్వారా ఈరోజు ఇచ్చిందని అన్నారు. జి రాం జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా మార్పు చేశారని వారు విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాం జి ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనట్లు ఉపాధి చట్టాన్ని నీరుగార్చుటమే అన్నారు. దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తి వేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల సపోర్టుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు.గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చే చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లితుందని అన్నారు. తక్షణమే జి రాం జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, శ్రీరాముల రమేష్ చంద్ర, సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమల్లు, సిపిఎం నాయకులు నక్క దేవదాస్, ఎలిగేటి శ్రీనివాస్, బింగి సంపత్, స్వర్గం శేఖర్, సూరం వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల విజయవంతంపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అభినందనలు

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన ఎంపీడీఓ లు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ని ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను శనివారం ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయాల అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతం చేసినందుకు ఎన్నికల అధికారులను, సిబ్బందిని



అభినందించారు.

# అఖిల భారత ప్రజాతంత్ర జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

## ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల

వాస్తవం : సిరిసిల్ల

అఖిల భారత ప్రజాతంత్ర ఆధ్వర్యంలో జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాద్ లో నిర్వహించే 14 వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల పిలుపునిచ్చారు.సిరిసిల్ల శనివారం జెండా ఎగురవేశారు.సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల మాట్లాడుతూ..... మహిళా సమస్యలపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై జాతీయ మహాసభలకు ప్రతి ఒక్కరు తరలిరావాలని మహిళలకు పిలుపునిచ్చారు.మహిళలకు జాతీయ సంఘమైన ఐద్వా మహిళల సమాన హక్కులు, విద్య, బాల్యవివాహాలు, నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 ఏ సెక్షన్ కేంద్ర రాష్ట్ర మహిళా కమిషన్లు గ్రహింస నిరోధక చట్టం పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం స్థానిక సంస్థలు 50 శాతం రిజర్వేషన్ లు తదితరాల కోసం మహోత్తరమైన పోరాటాలు చేసింది సాధించుకుందని, రాష్ట్రంలో ఈపులిక్కర్ ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పోరాడి దానిని నిలవరించడంతో పాటు లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటితపరిచి స్నేహ ఇంటి పని వారు సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి కనీస వేతన చట్టం సాధించింది పని హక్కు ఆహార భద్రత, మద్యం ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం, తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను కూడగట్టి హక్కులను సాధించుకుందని, నేడు అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభ పాటవాలు చాటుతూ మాతో సాధ్యం కానిది ఏదీ లేదంటూ కదం తొక్కుతున్నారని అన్నారు.అయితే ఇది స్నానానికి ఒక వైపు మాత్రమే రెండో వైపు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి మహిళలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, మహిళలకు భద్రత లేకుండా పోతుందని,మహిళలను అనుగదొక్కడానికి బిజెపి మను వాద సిద్ధాంతాన్ని తీసుకువస్తుంది.నాలుగు గోడల మధ్యనే మహిళలు ఉండాలని ఉద్యోగాలు చేయకూడదు అనే సిద్ధాంతంతో బిజెపి పనిచేస్తుంది మహిళలు ఆత్మగౌరవంతో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే కొరకు ఈ మహాసభలో అనేక తీర్మానాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కోడం లలిత, ముద్రగోల విజయ, హనుమండ్ల ఎల్లవ్వ, లావణ్య, లక్ష్మి. రాజేశ్వరి,ఇంద్ర, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



# మూత పడ్డ సూపర్ మాక్స్ కంపెనీలో విలువైన యంత్రాలు మాయం

భారీ చోరీ జరిగినట్లు గుర్తింపు

ఆందోళన చెందుతున్న కార్మికులు

జీడిమెట్ల పీఎస్.లో ఫిర్యాదు చేసిన కార్మిక నాయకులు

విలువ రూ 50 కోట్లకి పైగా ఉంటుందని ప్రాథమిక వెల్లడి

వాస్తవం : కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో రూ.కోట్ల విలువైన యంత్ర సామాగ్రి చోరీకి గురైందని,ఈ మేరకు కార్మికులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కార్మికులు ఫిర్యాదు చేశారు.ఈ పరిశ్రమ మూడేళ్ల క్రితం మూతపడిందని,ప్రస్తుతం ఎన్.సి.ఎల్.టి (నేషనల్ కంపెనీస్ లా ట్రిబ్యునల్) పరిధిలో ఉంది.బ్లేడ్స్ తయారు చేసే యూనిట్ యంత్ర మిషినరీలు మొత్తం మాయమైనట్టు కార్మికులు ఫిర్యాదులో పేర్కొన్నారు.జీడిమెట్ల సిఐ.గడ్డం మల్లేష్ ఆదేశాల మేరకు క్రైమ్ సిబ్బంది పరిశ్రమను కార్మికులతో కలిసి పరిశీలించారు.దాదాపు పది లారీల్లో పట్టే అంత యంత్రాలు మాయమైనట్టు ప్రాథమికంగా గుర్తించారు.ఈ కంపెనీలో యజమాన్యానికి కార్మికులకు మధ్య కోర్టులో వివాదం నడుస్తుంది.బకాయిలు చెల్లించాలని కార్మికులు లేబర్ కోర్టును ఆశ్రయించారు.ఈ క్రమంలో విలువైన యంత్రాలు మాయం కావడం చర్చనీయాంశంగా మారింది.కంపెనీ సెక్యూరిటీ కి తెలియకుండా యంత్రాలు బయటకు ఎలా వెళ్లాయని యూనియన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కాగా కార్మికులు ఇచ్చిన ఫిర్యాదును అధికారికంగా తీసుకోవడానికి తమకు అనుమతి లేదని జీడిమెట్ల సిఐ . గడ్డం మల్లేష్ తెలిపారు.ఎన్సిఎల్టి అధికారులు సోమవారం వచ్చి ఫిర్యాదు చేస్తామని తెలిపినట్టు పేర్కొన్నారు. మాయమైన యంత్రాల విలువ 50కోట్లకు పైగా ఉంటుందని యూనియన్ జేఏసీ నాయకులు పేర్కొంటున్నారు.



# ఇరుముడి కట్టు - శబరిమలైకి



శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప దీక్ష స్వాములు

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి.. అయ్యప్ప స్వాములు కార్తీక మాసంలో మాల ధరించి భక్తి శ్రద్ధలతో 41 దినములు దీక్ష పూర్తి చేసుకుని శనివారం గురుస్వామి కట్టిన ఇరుముడి నెత్తిన పెట్టుకొని శబరి యాత్రకు బయలుదేరారు. మండలంలో వివిధ గ్రామాల్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజలు జరిపి, మండల కాలం దీక్ష పూర్తి చేసిన తర్వాత అయ్యప్పకు ప్రీతి పాత్రమైన ఇరుముడితో ఈరోజు మార్కండేయ దేవాలయంలో రాచర్ల శ్రీనివాస్ గురుస్వామి ఈ అయ్యప్ప స్వాములకు ఇరుముడికి కట్టగా, అయ్యప్ప స్వామికి పవిత్రమైన నెయ్యాభిషేకాన్ని టెంకాయలు తీసుకొని, కన్నె స్వాములను తీసుకొని గురుస్వాములు ఇరుముడితో బయలుదేరారు, ఈ యాత్రలో గురుస్వాములు తిప్పని శ్రీనివాస్ స్వామి, రాజూరి రవీందర్, మర్రి మల్లేశం, మర్రి మల్లేశం, లింగాల లింగయ్య, లింగాల రాజయ్య, మర్రి లక్ష్మణ్, సిరికొండ కనకయ్య, మార్త మల్లేశం, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు.యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు.గత నెల రోజుల నుండి యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు.మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి యాప్ లలో టాక్సీ ఎలా బుక్ చేస్తామో , అదేవిధంగా సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్



ఉపయోగించడం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్లవచ్చని అన్నారు.యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్నకారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు.రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియజేశారు. రైతులు ఈ యాప్ ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఏ.ఓ.లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల సమావేశం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

తెలంగాణ మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్ సిరిసిల్లలో మాజీ సర్పంచుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ అధ్యక్షులు మిర్యాల్కర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో మాజీ సర్పంచులకు గౌరవ పెన్షన్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరడమేనని నాయకులు తెలిపారు. ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి, పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ, ఇప్పటివరకు మాజీ సర్పంచులకు ఇచ్చిన హామీలు అమలుకాకపోవడం బాధాకరమని సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వెంటనే గౌరవ పెన్షన్ అమలు చేయడంతో పాటు, మాజీ సర్పంచులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

## పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



వాస్తవం : రాజేంద్రనగర్

తరతమ భేద భావాలు లేకుండా నాయకులు కార్యకర్తలు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మణికొండ లో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమావేశం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కార్తీక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... మణికొండ మున్సిపాలిటీ ప్రస్తుతానికి రెండు డివిజన్లు గా విడిపోయిందన్నారు. మూడు లేదా నాలుగు డివిజన్లుగా మారినా తరతమ భేదాలు లేకుండా స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న ఏరు దాటినాక బోడ మల్లన్న అన్నట్లుగా కొంత మంది వ్యవహారం మారిందని విమర్శించారు. వెన్నుపోటు పొడిచే వారిని అసలు ప్రోత్సహించమని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రస్తుత శాసన సభ్యుడు ఏ పార్టీలో మనుగడ కొనసాగిస్తున్నాడో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో 100 శాతంలో 48 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారని గుర్తు చేశారు. మిగిలిన 52% ఓటర్లను కలిసి పార్టీ పట్ల విశ్వాసం కలిగించాలని తెలిపారు. రెండు లక్షల పై చిలుకున్న జనాభాలో కేవలం 90 వేలు మాత్రమే ఓటర్లుగా నమోదు కావడం ఆందోళనకర విషయం అన్నారు. పార్టీ తరఫున వారిని చైతన్య పరిచి ఓటర్లుగా నమోదు చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం అడ్డాకుల మండలం ముత్యాలంపల్లి గ్రామ నాలుగో వార్డ్ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన చిన్నపాగ హుస్సేన్ కు అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. స్థానిక నాయకులు హీరూ సింగ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరిన పలువురు నాయకులను కార్తీక్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

# మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో తేజేశ్వర్ ప్రథమ స్థానం



వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న తేజేశ్వర్ మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి సాధించారు. జడ్పీహెచ్ఎస్ కేశవపట్నం లో శనివారం నిర్వహించిన పోటీల్లో ఆయన ప్రతిభ కనబర్చారు. ఈ విజయం ద్వారా ఈ నెల 28న కరీంనగర్‌లో జరిగే జిల్లా స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌కు తేజేశ్వర్ అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ , గణిత శాస్త్రం ఉపాధ్యాయులు తేజేశ్వర్‌ను అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# అల్మాస్పూర్‌లో 26న అయ్యప్ప స్వామి మండల మహా పడిపూజ





వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న మండల మహా పడిపూజ కార్యక్రమానికి సంబంధించిన పత్రికను గురుస్వామి శ్రీనివాస్ తో పాటు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అల్మాస్పూర్ సర్పంచ్ వెంకటరెడ్డి, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనగందుల నర్సింలు, నారాయణపూర్ సర్పంచ్ దొమ్మట నర్సయ్య, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బండాలింగంపల్లి సర్పంచ్ బాలరాజ్ నర్సాగౌడ్, రాజన్నపేట సర్పంచ్ బాపురెడ్డి, కిస్టునాయక్ తండ సర్పంచ్ సురేష్, అలాగే ఎన్.ఆర్.ఐ.రాదరపు సత్యం. నందికిషన్, అశోకచారి, ఇంద్రారెడ్డి, బాలయ్య, మోహనరెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని ఈ పత్రికా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మహా పడిపూజను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు

# పాస్టర్ రెవ స్వామి దాస్ ఆధ్వర్యంలో బోరబండలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ నాట్కో స్కూల్ సమీపంలోని ఎలషాద్దాయి బైబిల్ కాలేజీ ఇండియా, లో సెమీ క్రిస్మస్ వేడుకలను వివిధ చర్చిల పాస్టర్ల మధ్య, దైవజనుల మధ్య శనివారం ఘనంగా జరిపారు ఎల్ షద్దాయి ఫైర్ మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ రెవ స్వామి దాస్. ఈ వేడుకలలో చర్చ్ విశ్వాసులు అనేక కార్యక్రమములు నిర్వహించారు, భక్తిగీతాలు ఆలపించారు, క్రీస్తు పుట్టుక నాటికలు అక్కడికి వచ్చిన అందరిని అలరించాయి. పాస్టర్ రెవ శాంసన్ క్రిస్మస్ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో రెవ. రవి కుమార్, పాస్టర్ శామ్యూల్ , సిస్టర్ షర్మిల జాదవ్ , పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు ఆలపించిన ఏసుప్రభు గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రత్యేక కేకును కట్ చేసి అక్కడికి వచ్చిన అందరికీ ముందుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు స్వామి దాస్.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

వాస్తవం